# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు పత్రిక

సంపుటి :02 సంచిక :55 గురువారం 20-11-2025 పేజీలు:4 వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## కోదాడ పట్టణంలో ఉద్రిక్తత.



మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన రాజేష్ కుటుంబ సభ్యులు...
రాజేష్ కుటుంబానికి మద్దతు తెలిపిన వివిధ రాజకీయ పార్టీలు మరియు దళిత సంఘ నాయకులు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 19 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కోదాడ పట్టణంలో ఉన్న గాంధీ నగర్ కు చెందిన కర్ల రాజేష్ ను సీఎంఆర్ఎఫ్ నిధుల కుంభకోణం కేసులో ఏ4 నిందితుడిగా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. చిలుకూరు పోలీసులు. ఈ నేపథ్యంలో జైల్లో అనారోగ్యానికి గురైన రాజేష్, హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అంతకు ముందు చిలుకూరు పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, ఆ దెబ్బలకు తాళలేకే రాజేష్ చనిపోయాడని రాజేష్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుంచి 50 లక్షల ఆర్థిక సహాయం అందించాలని అలాగే ఒక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, ఉదయం నుంచి నిరసన చేపట్టి రాత్రి గడుస్తున్న కానీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో మృతదేహంతోనే అదే కాలనీలో ఆందోళన ఉధృతం చేశారు. మృతుడి కుటుంబానికి మద్దతుగా ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశాదారన్ మహారాజ్ మరియు బిసి రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వట్టే జానయ్య మరియు వివిధ కుల సంఘ నాయకులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఆందోళనవిరమించేది లేదని కోదాడ పట్టణంలో ఉన్న గాంధీనగర్ లోనే బైఠాయించారు. ఉద్రిక్తత నేపద్యంలో కోదాడలో పోలీసులు బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వివాదం నివారించేందుకు పోలీసు ఉన్నతాధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

## హైదరాబాద్‌వాసులకు గుడ్‌న్యూస్..



- ఏళ్ల నాటి ట్రాఫిక్ కష్టాలకు చెక్..
- ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభం ఫిక్స్

## లాకప్ డెత్ మృతి పై ఉద్రిక్తత వాతావరణంలో నిరసన ర్యాలీ




క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్19 ( గురునాథం జిల్లా బ్యురో) బీ- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణమ-లోని గాంధీనగర్ లో లాక్అప్ డెత్ తో మృతి చెందిన కర్ల రాజేష్ నిరసన ర్యాలీ లో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే ఈనెల 15న హుజూర్నగర్ సబ్ జైల్లో అస్వస్థత గురై మృతి చెందిన కర్ల రాజేష్ మృతదేహంతో ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో బాధితులు ర్యాలీ నిర్వహించారు. వీరిని పోలీసులు అడ్డగించడంతో ఉద్రిక్తత నెలకొంది. రాజేష్ మృతికి కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి 50 లక్షల పరిహారంతో పాటు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కోదాడ టౌన్ సీఐ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు భారీగా మోహరించాయి. ఓ క్రమంలో బాధితులకు సీఐ శివశంకర్ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు అంత్యక్రియలకు దూరంగా ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## విద్యార్థుల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమం.




క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, కాపుగల్లు. నవంబర్ 19 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం బుధవారం ఎంపీపీస్ బీసీ కాలనీ కాపుగల్లు పాఠశాలలో విద్యార్థుల స్వ పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. విజయ సారథి, ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, వై.రమాదేవి, విద్యార్థులు, గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్, ఆయా, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి గా బి.లాస్య ప్రియ, కలెక్టర్ గా కే. శ్రీహరి, డీఈఓ గా టి. గౌతమ్, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం తో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది.

## సిపి గెట్ థర్డ్ ఫేస్ ఫలితాలలో పీజీ సీట్లు సాధించిన కె.ఆర్.ఆర్. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు.




క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 19 ( గురునాథం జిల్లా బ్యూరో) :- ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన సిపిగెట్ థర్డ్ ఫేస్ ఫలితాలలో కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ, విద్యార్థులు షేక్ షాహినా, బండావత్ అల్లాబి ఉస్మానియా యూనివర్సిటీ లోను మరియు ఎన్. వీరబాబు గౌడ్, మరియు డి.బద్రి కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ లో మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్(యం.యల్.ఐ.యస్సీ.)విభాగంలో పీజీ సీటును సాధించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చందా అప్పారావు కళాశాల విద్యార్థులను అభినందించారు. అదే విధంగా విద్యార్థులు ఈ కోర్సులో సీటు సాధించే విధంగా వారిని ప్రోత్సహించిన కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకులు మరియు లైబ్రేరియన్ మాతంగి యాకుబ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు రంగంలోనూ అపారమైన ఉద్యోగ అవకాశాలు గల లైబ్రరీ సైన్స్ కోర్సులో కళాశాల విద్యార్థులు సీటు సాధించడం అభినందనీయమని, లైబ్రరీ సైన్స్ కోర్సు చేయడం ద్వారా విద్యార్థులు జీవితంలో స్థిరపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థులు ఈ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, నందిగామ నిర్మల కుమారి, శ్రీలత, రాజ్యలక్ష్మి,సుమా, సైదమ్మ, సైదులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌వాసులకు గుడ్‌న్యూస్..



గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులపై మంత్రి కోమటిరెడ్డి కీలక అప్‌డేట్ ఇచ్చారు. వచ్చే ఏడాది దసరా నాటికి ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తి అయి.. ప్రారంభోత్సవం జరుపుకుంటుందని తేల్చి చెప్పారు. మరోవైపు.. త్వరలో మేడారం జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఉప్పల్-వరంగల్ మార్గంలో బీటీ రోడ్డు పనుల పురోగతి గురించి వివరించారు. ఆ మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మంత్రి సమీక్షించారు. హైదరాబాద్‌లోని కీలకమైన ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనుల పూర్తిపై తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఈ కారిడార్‌ను 2026 దసరా పండుగ నాటికి తప్పకుండా పూర్తి చేసి.. ప్రారంభిస్తామని ఆయన ప్రకటించారు. అందుకు అనుగుణంగా పనులు వేగవంతం చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను.. సంబంధిత నిర్మాణ సంస్థను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా నిర్ణీత గడువులో పూర్తి అవుతాయని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం ఉప్పల్-వరంగల్ మార్గంలో గుంతల కారణంగా వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సమీక్షించారు. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను, ఆ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తున్న నిర్మాణ సంస్థను ఆదేశించారు. వచ్చే ఏడాది ప్రారంభం కానున్న మేడారం జాతర సమయానికి.. ముఖ్యంగా ఈ మార్గంలో ప్రయాణించే భక్తుల సౌకర్యార్థం.. బీటీ రోడ్డు పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి తెలిపారు. మొత్తం 5.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణంలో ఇప్పటికే 1.5 కిలోమీటర్లు పూర్తి అయినట్లు మంత్రి వెంకట్‌రెడ్డి వెల్లడించారు.

## ‘గోట్’ హీరోయిన్ ఆవేదన..



సుడిగాలి సుధీర్, దివ్యభారతి నటించిన ‘గోట్’ సినిమా విడుదలకు ముందే వివాదాల్లో చిక్కుకుంది. దర్శకుడు నరేష్ కుప్పిలి, హీరోయిన్ దివ్యభారతి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ‘చిలక’ అంటూ దర్శకుడు చేసిన వ్యాఖ్యలపై దివ్యభారతి తీవ్రంగా స్పందించింది. మహిళలను కించపరిచేలా మాట్లాడారని, హీరో మౌనం కూడా తనను నిరాశపరిచిందని ఆమె ఆరోపించింది. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. ఈ వివాదంపై దర్శక హీరోలు ఎలా స్పందిస్తారో చూడాలి. సుడిగాలి సుధీర్, దివ్యభారతి హీరో హీరోయిన్లుగా నటించిన సినిమా ‘గోట్’. రెండున్నరేళ్ల కిందటే ప్రారంభమైన ఈ చిత్రం.. ఇంకా ప్రేక్షకుల ముందుకు రాలేదు. అప్పుడెప్పుడో ఫస్ట్ లుక్, ఫస్ట్ సింగిల్ అంటూ హడావిడి చేశారు కానీ.. ఆ తర్వాత సినిమాకి సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. షూటింగ్ ఎక్కడిదాకా వచ్చింది?, ఎప్పుడు రిలీజ్ చేస్తారు? వంటి విషయాల ఊసే లేదు. అయితే సుధీర్ హీరోగా ‘హైలెస్సో’ సినిమా సెట్స్ మీదకు వెళ్లిన తర్వాత, ఉన్నట్టుండి ‘గోట్’ మూవీ వార్తల్లోకి వచ్చింది. త్వరలో విడుదల అంటూ సోషల్ మీడియాలో పోస్టర్లు వెలిశాయి. ఈ క్రమంలో తాజాగా హీరోయిన్, డైరెక్టర్ మధ్య ఓ వివాదం వెలుగులోకి వచ్చింది. ‘బ్యాచిలర్’ మూవీతో యూత్ లో క్రేజీ హీరోయిన్ గా మారిపోయిన తమిళ నటి దివ్యభారతి.. ‘గోట్’ సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈ సినిమాకు ‘పాగల్’ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడుగా ఉండేవాడు. కానీ ఇప్పుడు డైరెక్టర్ పేరు లేకుండానే నిర్మాతలు సినిమాని రిలీజ్ చేస్తున్నారు. దీన్ని బట్టి దర్శక నిర్మాతల మధ్య విభేదాలు వచ్చాయనే విషయం స్పష్టమవుతోంది.

## కోదాడలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 19 ( గురునాథం జిల్లా బ్యూరో ) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్‌లో బుధవారం ప్రముఖ నేతలు భాగస్వామ్యంతో ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇందిరా గాంధీ చేసిన కృషిని స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, దేశ రక్షణ, పేదల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు ఈరోజు కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు లిక్కి మోహన్ రావు యాదవ్, కొండల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షేక్ ఫయాజుద్దీన్, కె. లక్ష్మీనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుడుముల రాంబాబు, చింతలపాటి శ్రీనివాసరావు, బాగ్దాద్, వెంకటేశ్వర్ రెడ్డి, కామల్ల ప్రవీణ్, కంపాటి పుల్లయ్య, షేక్ జహీర్, పవన్, దావల్, శోభన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## గచ్చుబావి అభివృద్ధికి 50000/-



గచ్చుబావి అభివృద్ధికి మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజులమధు దంపతుల 50.000/-రూపాయలు...

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: - కల్వకుర్తి పట్టణంలోని ఎంతో పురాతనమైన గచ్చుబావి శిథిలావస్థలో ఉన్నటువంటి స్థితిలో స్థానిక యువత పెద్ద ఎత్తున తరలివచ్చి నిత్యం శ్రమదానం చేస్తున్న సందర్భంలో నేను సైతం మన ప్రాంత వారసత్వ సంపద అయినటువంటి గచ్చుబావి అభివృద్ధికి సహకరిస్తానని ఈరోజు కల్వకుర్తి పట్టణ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజులమధు దంపతులు 50 వేల రూపాయలు గచ్చుబావి అభివృద్ధి కమిటీకి అందజేశారు ఈ సందర్భంగా గచ్చుబావి అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ అభివృద్ధి పని చాలా వేగవంతంగా జరుగుతుంది పెద్ద ఎత్తున యువతీ యువకులు ప్రతిరోజు తరలివస్తున్నారు గచ్చిబావి మరియు శివాలయం అభివృద్ధిలో కల్వకుర్తి ప్రాంత ప్రజలు పాలుపంచుకోవాలని ఈ ప్రాంతంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుకుందామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నిత్యం సమాధానం చేస్తున్న యువతీ యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా స్త్రీ శక్తి దివస్

జాన్సీ రాణి %-% నేటి తరానికి శాశ్వత ప్రేరణ -నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో వీర వనిత శ్రీ ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి కల్వకుర్తి నగరంలోని న్యూ ఎరా జూనియర్ కళాశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ధైర్యం, దేశభక్తి, త్యాగం అనే విలువలను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన మహానుభావులలో జాన్సీ రాణి లక్ష్మీబాయి స్థానం అగ్రగణ్యంగా నిలుస్తుంది. ఆమె జీవితం ఒక మహిళ ఏ స్థాయికి ఎదగగలదో, ఏ విధంగా తన దేశం కోసం పోరాడగలదో చెప్పే మహోన్నత గాథ. నేటి తరానికి ఆమె కేవలం చారిత్రక వ్యక్తి మాత్రమే కాదుబీ ఆమె ఒక ఆత్మవిశ్వాసానికి, నిబద్ధతకు, నిస్వార్థ సేవకు ప్రతీక 1828 నవంబర్ 19న జన్మించిన మణికర్ణికా (మణు) చిన్న వయసులోనే గుర్రపు స్వారీ, విలువిద్య, ఖడ్గ విద్య, కుస్తీ వంటి సైనిక శిక్షణ



పొందింది. అప్పుడు మహిళలు ఇలాంటి శిక్షణలు తక్కువగా తీసుకునే కాలం. కానీ ఆమె ధైర్య స్వభావం బాల్యంలోనే బయటపడింది. సరికొత్త ఆలోచనలు, దృఢసంకల్పం ఆమెను ఇతరుల కంటే ప్రత్యేకురాలిగా నిలబెట్టాయి.మణికర్ణికా ఝాన్సీ రాజు గంగాధర్ రావును వివాహం చేసుకుని “లక్ష్మీబాయి”గా మారింది. రాజ్యపాలనలో ప్రజల పట్ల మమకారం, న్యాయాన్ని కాపాడే ధోరణి ఆమెను ఒక ఆదర్శ రాణిగా తీర్చిదిద్దాయి. రాజకుమారుడు మరణించడంతో దత్తపుత్రుడిని వారసుడిగా నిర్ణయించినా, బ్రిటిష్ వారి “ల్యాప్సు సిద్ధాంతం” పేరుతో ఝాన్సీని తమ ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఝాన్సీ రాణి బ్రిటిష్‌ల అన్యాయాన్ని అంగీకరించలేదు. “నేను నా ఝాన్సీని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వను” అన్న ఆమె మాట అప్పటి నుంచి నేటివరకు భారతీయుల హృదయాల్లో శక్తి నింపుతుంది. ఝాన్సీని రక్షించడానికి ఆమె సైన్యాన్ని సన్నద్ధం చేసి స్త్రీలతో కూడిన ప్రత్యేక దళాలను కూడా ఏర్పాటు చేసింది. 1857లో మొదలైన భారత తొలి స్వాతంత్ర్య సమరంలో జాన్సీ రాణి ప్రధాన పాత్ర పోషించింది. యుద్ధరంగంలో ఆమె గుర్రం మీద రెండు కత్తులు పట్టుకొని శత్రువులపై దాడి చేయడం, తన సైన్యానికి ధైర్యం చెప్పడం కఠిన యుద్ధ పరిస్థితుల్లో కూడా ఆమె ధైర్యం తగ్గలేదు. చివరి వరకూ పోరాడి 1858 జూన్ 18న వీరోచితంగా వీడ్కోలు పలికింది.జాన్సీ రాణి జీవితం అనేక విలువలను నేర్పుతుంది ధైర్యం జీవితానికి పునాది తరతరాలుగా మహిళలకు ధైర్యం, సాహసాన్ని సూచించే పేరు జాన్సీ రాణిది. ఆధునిక ప్రపంచంలో కూడా ఆత్మవిశ్వాసమే విజయపు మార్గం అని ఆమె చూపించింది. న్యాయం కోసం నిలబడాలి అన్యాయం ఎదురైనప్పుడు దానికి వ్యతిరేకంగా పోరాడటం అవసరం. రాణి చేసిన పోరాటం నేటి సమాజానికి ఒక పెద్ద సందేశం. స్త్రీ సాధికారతకు ప్రతీక పురుషాధిక్య సమాజంలో కూడా స్త్రీలు ఏ రంగంలోనైనా ముందుకు రావచ్చని ఆమె నిరూపించింది. నేటి అమ్మాయిలకు ఇది గొప్ప ప్రేరణ. దేశభక్తి %-% అత్యున్నత విలువ తన జీవితం, రాజ్యం, సుఖం అన్నింటికంటే దేశం ముఖ్యమని ఆమె మనకు చూపించింది. యువతలో దేశసేవాభావాన్ని పెంపొందించేందుకు ఆమె ఉదాహరణ శాశ్వతం. నాయకత్వం ఎలా ఉండాలో చూపిన మహానుభావురాలు ఆమె నాయకత్వంలో సైన్యం ఆమెను దేవతల్లా గౌరవించింది. నేటి యూత్‌కు నాయకత్వ గుణాలు ఆమె నుంచి నేర్చుకోదగినవి. జాన్సీ రాణి లక్ష్మీబాయి ఒక వ్యక్తి కాదు, ఒక యుగం. ధైర్యం, నిబద్ధత, దేశభక్తి, న్యాయయిఈ విలువలు ఉన్నంతకాలం ఆమె పేరు చిరస్థాయిగా నిలుస్తుంది. తరం మారినా, కాలం మారినా, జాన్సీ రాణి ఇచ్చే ప్రేరణ ఎప్పటికీ మారదు.ఆమె గాథ ప్రతి భారతీయ హృదయంలో జ్వాలలు రగిలించే అజరామరమైన శక్తి. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకుంటే, దేశం భవిష్యత్తు మరింత మెరుగ్గా మారడం ఖాయం అన్ని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ యాదవ్ ,పాఠశాల యాజమాన్యం, కార్యకర్తలు విద్యార్థినిలు పాల్గొన్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganana colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com